www.aksharadarbar.com
సోమవారం 23, సెప్టెంబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :196 | పేజీలు : 05 | వెల : 05

ఇంటి స్థలాలు ఇప్పించండి..

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కోరిన
- ఏకశిలా హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ నిర్వాహకులు
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే..
- 15 రోజుల్లో ప్రక్రియ పూర్తిచేస్తానని హామీ..

04

ఎవడ్రా ఆపేది !

ఫోర్త్ పిల్లర్ హల్‌చల్

పచ్చటి అడవుల్లో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

- మహదేవ్‌పూర్, పలిమెల మండలాల్లో యథేచ్ఛగా దందా..
- ప్రభుత్వ నిబంధనలకు పాతర
- క్వారీల్లో ఎక్స్‌ట్రా బకెట్ పేరున రోజుకూ లక్షల్లో అక్రమ వసూళ్లు..
- లోడింగ్ ఛార్జీల పేరుతో ఏకంగా ఒక్కో లారీకి రూ.4 వేలు చొప్పున దోపిడీ..
- ఓవర్ లోడ్, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు షరా మామూలే..
- చోద్యం చూస్తున్న టీజీఎండీసీ ..
- రైట్.. రైట్ అంటున్న సంబంధిత శాఖలు..
- అధికారులు మౌనం వెనుక అంతర్యమేంటో..?

ఎవడ్రా ఆపేది అంటూ ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. పచ్చని అడవుల్లో రాజ్యమేలుతోంది. మహదేవపూర్, పలిమెల మండలాల్లో ఇసుక మేటలు అందుబాటులో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. గోల్‌మాలో లేక యాధృచికమో తెలియదు కానీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి ఈ రెండు మండలాల్లోని క్వారీల టెండర్లను దక్కించుకున్నాడు. ఓ న్యూస్ చానల్‌లో విలేకరిగా చెలామణి అవుతున్న ఆయన.. తన పలుకుబడి ఉపయోగించి ఇసుక వ్యాపారాన్ని మూడు పువ్వులు.. ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. అనుమతుల పేర యథేచ్ఛగా అక్రమ దందాకు తెరలేపాడు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక తోడేస్తున్నా.. ఎక్స్ ట్రా బకెట్ పేరుతో ఒక్కో లారీకి రూ.2 వేలు దండుకుంటున్నా.. లోడింగ్ చార్జ్ రూ. లక్షల్లో వసూలు చేస్తున్నా.. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వదిలేస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. అనుమతుల పేరిట ఇసుక దోపిడీ కొనసాగుతుండగా అధికారులు మౌనం దాల్చడం వెనక అంతర్యమేమిటో బోధపడడంలేదు. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహదేవపూర్, పలిమెల మండలాల్లోని ఇసుక తవ్వకాలు, రవాణాపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

-అక్షరదర్బార్, కాటారం

02

తూర్పున అగ్గి !

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఆధిపత్య పోరు

- ఇద్దరి నేతల మధ్య అగాథం పెంచుతున్న వరుస ఘటనలు
- అధికారిక, పార్టీ కార్యక్రమాల్లోనూ ఎవరికి వారే...
- కాంగ్రెస్ శ్రేణుల్లో గందరగోళం..
- ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీలో హాట్ టాపిక్

కొండా మురళి వర్సెస్ బస్వరాజు సారయ్య..

వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో వర్గపోరు మరోమారు బట్టబయలైంది. కొంతకాలంగా మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వర్సెస్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. సారయ్య హస్తం గూటికి చేరినప్పటి నుంచే విభేదాలు మొదలవగా.. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ఈ ఇద్దరి నేతల మధ్య ఆగాధాన్ని మరింత పెంచాయి. అధికారిక, పార్టీ కార్యక్రమాల్లోనూ ఎవరికివారే అన్నతీరున వ్యవహరిస్తుండటంతో క్యాడర్‌లోనూ గందరగోళం నెలకొంటోంది. మొత్తంగా వరంగల్ తూర్పులో వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలు నియోజకవర్గంలోనేగాక ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లోనూ హాట్ టాపిక్ అవుతున్నాయి.

-అక్షర దర్బార్, వరంగల్

02

నిబంధనలు బేఖాతర్!

- షాపింగ్ మాల్స్‌లో కార్మికుల శ్రమ దోపిడీ
- పని 12 గంటలు... వేతనం రూ.7 వేలు
- పట్టించుకోని లేబర్ ఆఫీసర్...
- కార్మిక సంఘాల నిరసన

04

పరకాల పట్టణంలోని మాల్స్ ల యజమానులు కొందరు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. మాల్స్ లలో కార్మికులకు తక్కువ వేతనమిస్తూ ఎక్కువ గంటలు పని చేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి. ఇక్కడ పూర్తిగా అనుమతులు లేకుండా షాపింగ్ మాల్స్ ఏర్పాటుచేసిన యజమానులు కొందరు ఎక్కువగా మహిళలను పనుల్లోకి తీసుకొని ఎనిమిది గంటలకు బదులు వారితో 12 గంటల పాటు పని తీసుకుంటున్నారనే ఫిర్యాదులొస్తున్నాయి. కనీసం కూర్చునేందుకు కూడా సమయం ఇవ్వకుండా వారితో వెట్టిచాకిరి చేపిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కుటుంబ పోషణ కోసం మహిళలు, పురుషులు చాలీచాలని వేతనాలతో మాల్స్, కొన్ని వర్తక వ్యాపార సంస్థలలో పనిచేస్తూ ఉండగా వారికి రూ.7 వేల నుండి రూ.పదివేల లోపు జీతాలు మాత్రమే ఇస్తూ 12 గంటల పని చేయించుకుంటున్నట్లు కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

—అక్షర దర్బార్, పరకాల

తూర్పున అగ్గి!

కొండా వర్సెస్ బస్వరాజు

వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో ఆధిపత్య పోరు

- రెండు వర్గాల మధ్య అగాధం పెంచుతున్న వరుస ఘటనలు
- అధికారిక, పార్టీ కార్యక్రమాల్లోనూ ఎవరికి వారే..
- కాంగ్రెస్ శ్రేణుల్లో గందరగోళం..
- ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీలో హాట్ టాపిక్

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో వర్గపోరు మరోమారు బట్టబయలైంది. కొంతకాలంగా మంత్రి కొండా సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వర్సెస్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. సారయ్య హస్తం గూటికి చేరినప్పటి నుంచే విభేదాలు మొదలవగా.. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ఈ ఇద్దరి నేతల మధ్య ఆగాధాన్ని మరింత పెంచాయి. అధికారిక, పార్టీ కార్యక్రమాల్లోనూ ఎవరికివారే అన్నతీరున వ్యవహరిస్తుండటంతో క్యాడర్‌లోనూ గందరగోళం నెలకొంటోంది. ఒకరు హాజరైన కార్యక్రమానికి మరొకరు దూరంగా ఉండటం లేదా ఒకరు వెళ్లాక మరొకరు పాల్గొంటుండటం జరుగుతోంది. తాజాగా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్ గౌడ్‌ను మంత్రి కొండా సురేఖ రెండు రోజుల క్రితం అంటే.. శనివారం తూర్పు నియోజకవర్గంలోని తమ అనుచరులతో హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపి వచ్చారు. ఈక్రమంలోనే ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతోపాటు వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తమ అనుచరులతో కలిసి ప్రత్యేక వాహనాల్లో సోమవారం రాజధానికి వెళ్లి పీసీసీ ఛీఫ్‌ను కలవడం చర్చనీయాంశమవుతోంది. మొత్తంగా వరంగల్ తూర్పులో వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలు నియోజకవర్గంలోనేగాక ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లోనూ హాట్ టాపిక్ అవుతున్నాయి.

- అప్పటి నుంచే...

గత అసెంబ్లీ ఎన్నికల్లో కొండా సురేఖ హైకమాండ్‌ను ఒప్పించి వరంగల్ తూర్పునుంచి పోటీ చేసి విజయంసాధించారు. మంత్రివర్గంలోనూ చోటు దక్కించుకున్నారు. మరోవైపు రాజకీయ కురువృద్ధుడు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి జిల్లా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. దీంతో ఆయన శిష్యుడిగా పేరొందిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. సారయ్య కాంగ్రెస్‌లోకి రావడాన్ని కొండా దంపతులు వ్యతిరేకించిట్లు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్ పెద్దలు సర్దిచెప్పడంతో వెనక్కు తగ్గారు. అదే సమయంలో తూర్పు నియోజకవర్గంలోని కొందరు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు సారయ్యను కలిసి శుభాకాంక్షలు తెలపడంతోపాటు ఆయనతో కలిసి తిరుగుతుండటం మురళి ఆగ్రహానికి కారణమైంది. అప్పటి నుంచి కాంగ్రెస్‌లో సారయ్య వర్సెస్ కొండా వర్గాల మధ్య వివాదం మొదలైందని స్థానిక కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. భవిష్యత్ లో ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనని చర్చించుకుంటున్నారు.

- వరుస పరిణామాలు..

వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఒక్కటై ఆగస్టు 15న తూర్పులోని పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఖిలా వరంగల్ కోటలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఆ తర్వాత జిల్లాకు వచ్చిన ఇన్‌చార్జి మంత్రి పొంగులేటితో కలిసి పలు కార్యక్రమాల్లో సారయ్య స్వర్ణ చురుగ్గా పాల్గొన్నారు. గత నెల 20న వరంగల్ ఎంజీఎం కూడలిలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే.. మంత్రి సురేఖ దూరంగా ఉండగా, ఎమ్మెల్సీ సారయ్య, ఎర్రబెల్లి స్వర్ణ, పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇది కొండా వర్గానికి రుచించలేదు. అదే నెల చివర్లో వరంగల్ గోపాలస్వామి గుడి రోడ్డులో చిరు వ్యాపారుల డబ్బాలను గ్రేటర్ వరంగల్ సిబ్బంది తొలగించారు. దీని వెనుక సారయ్య ఉన్నారని ప్రచారం జరగడంతో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి బాధితులను కలిసి పరామర్శించారు. సారయ్యపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వేరే పార్టీ నుంచి వచ్చిన సారయ్య ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని మురళి డిమాండ్ చేశారు. నేను ఏకగ్రీవ ఎమ్మెల్సీని అయినా రాజీనామా చేశా.. దమ్ముంటే నువ్వు రాజీనామా చెయ్ అంటూ సవాల్ చేశారు. వరంగల్‌లో నడిచేది కొండా ప్రభుత్వం.. పేదలకు అన్యాయం జరిగితే ఊరుకోం అంటూ హెచ్చరించారు. బీసీ నాయకుడివై ఉండి బీసీలకు అన్యాయం చేస్తావా అంటూ సారయ్యపై మురళి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక అప్పటి నుంచి వీరిద్దరి మధ్య మరింత అగాధం ఏర్పడిందని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. ఈక్రమంలోనే పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ రెండు రోజుల కింద హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వచ్చారు. కాగా, సోమవారం ఎమ్మెల్సీ సారయ్యతోపాటు వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పీసీసీ చీఫ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలపడం చర్చనీయాంశమైంది.

ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా సంతోష్

అక్షర్ దర్బార్, పరకాల : ఆర్ఎంపి, పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా నాగుర్ల సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం 7 మండలాల కు చెందిన ఆర్ఎంపి, పిఎంపీలు పరకాలలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నర్సక్కపల్లి గ్రామానికి చెందిన సంతోష్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శి చౌల్ల చామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి విజేందర్, కోశాధికారి రంగు శ్రీధర్, ఆర్గనైజర్ సెక్రెటరీ తోట రవీందర్, ఉపాధ్యక్షులు చేరాల శ్రీనివాస్, తిప్పారపు యుగేందర్, సహాయ కార్యదర్శి అంకం శంకర్ లింగం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఆర్ఎంపి, పీఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్లో దోపిడీని నివారించాలి

ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్

అక్షర దర్బార్, దుగ్గొండి : మార్కెట్లో రైతులకు జరిగే దోపిడీకి నివారణ చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కృషిసమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు. సోమవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో నెలకొన్న సమస్యలపై మార్కెట్ కార్యదర్శి పోలేపాక నిర్మలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో రైతుల పంటలకు రక్షణ కల్పిస్తూ చర్యలు చేపట్టాలని, మార్కెట్ బైలాను తప్పకుండా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి ఏఐసిటియు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ జిల్లా నాయకుడు ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కేంద్ర మంత్రి పర్యటనతో బీజేపీ శ్రేణుల్లో జోష్

అక్షర దర్బార్,మహాదేవపూర్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం మహాదేవపూర్ లో పర్యటించటంతో బాజాపాశ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భాజపా మండల కార్యదర్శి మంథని రాజేందర్ సభ్యత్వం నమోదులో భాగంగా హఠాన్ మరణానికి గురి అయిన విషయం విధితమే కాగ అతని కుటుంబ సభ్యులను ఓదార్చడానికి కేంద్రమంత్రి రావటం ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం తో పాటు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానివ్వడంతో మండలంలోని బిజెపి శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు. మావోయిస్టు ఆవిర్భావ దినోత్సవాలు జరుగుతున్న వేళ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి మారుమూల మండలమైన మహాదేవపూర్ లో పర్యటించటం పోలీస్ శాఖ సైతం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం పులిగిల్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి విడుదలైన 15 లక్షల రూపాయలతో చేపట్టినటువంటి అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలందరికీ సమక్షంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- నెక్కొండ చెన్నారావుపేట మండలాల్లో ఎమ్మెల్యే సుడిగాలి
- పలు అభివృద్ధి పనుల ప్రారంభం
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట: ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండి పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం చెన్నారావుపేట నెక్కొండ మండలంలో ఎమ్మెల్యే దొంతి సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. అనంతరం పల్లె దవాఖానలతో పాటు అర్హులందరికీ షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెన్నారావుపేట మండలం కోనాపురం, పాపాయ్యపేటల్లో పల్లె దవాఖాన లను ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు.. కాగా చెన్నారావుపేట మండలంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో భాగంగా మండలంలోని లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం నెక్కొండ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో లో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారు లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , పెండేం రామానంద్ , నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ నర్సంపేట కోర్టు అడ్వకేట్ బండి శివకుమార్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ఓబీసీ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్ కాంగ్రెస్ కూసుమ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి కూసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయి కృష్ణ షేక్ షబ్బీర్ అన్వర్ ,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను ప్రకాష్ నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి యూత్ నాయకులు బూరుగు నరేష్ చిన్నూరి కార్తీక్ శీను పాల్గొన్నారు.

ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

వ్యక్తిగత పరిశుభ్రతతోనే రోగాలు దూరం

- దుగ్గొండి ఎంపీడీవో అరుంధతి
- గిర్నీ బావి ఎంజేపీటీలో వైద్య శిబిరం

అక్షరదర్బార్, దుగ్గొండి : విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే అంటువ్యాధులు ప్రబల కుండా ఆరోగ్యంగా ఉంటారని దుగ్గొండి ఎంపిటిఓ అరుంధతి అన్నారు సోమవారం దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర బీసీ వెల్ఫేర్ గురుకుల ఎంపీడీవో అరుంధతి ఆధ్వర్యంలో నర్సం పేట మెడికల్ కాలేజ్ వైద్య సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

అక్షర దర్బార్,మహాదేవపూర్: పలిమెల మండలంలోని కేజీబీవీ పాఠశాలను సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందిస్తు న్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్వచ్ఛ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులకు అవగా హన కల్పించారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

అక్షర దర్బార్,తొర్రూరు: ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసు కుంది. తొర్రూరు ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం...తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన మంగళపల్లి యాకయ్య (45) అనే వ్యక్తి పాతర్లపాడు గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం బయటకు పొక్కడంతో మంగళపల్లి యాకయ్యను పిలిపించి పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుదామని తెలుపడంతో భయంతో యాకయ్య ఆదివారం రాత్రి తన ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఇంటి ముందు ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య మంగళపల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

26న జిల్లా వర్క్ షాప్

అక్షర దర్బార్, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల నిర్మాణం కై వర్క్ షాప్ జరుగుతుందనీ జిల్ల కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు...ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి గారు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిళ్ళ రమేష్ రాజు హాజరవుతున్నారనీ ఇట్టి వర్క్ షాప్ ను జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు... ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ ఐసా.. జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, వంశి రమేష్ పాల్గొన్నారు.

విజేతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వ్యాసరచన,చిత్రలేఖనం పోటీల్లో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, కేసముద్రం: త్రిదండి చిన్న జీయర్ స్వామి నేతృ త్వంలోని అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో ఇటివలే మహబూబాబాద్ లో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలలో నలమాస లాస్యశ్రీ,ఉట్కూరు సాక్షర,బీరెల్లి ఓం సాయి,గోవింద శ్రీవిద్య లు ప్రథమ,ద్వితీయ స్థానాలను దక్కిం చుకున్నారని పేర్కొన్నారు.అలాగే చిత్రలేఖనంలో దేవరాజు ఆనంద్,నిహారికలు ప్రథమ ద్వితీయ స్థానాలు గెలుపొందినట్లు ఆయన తెలిపారు. శనివారం నాడు హైదరాబాదులోని ముచింతల్ లో త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను,నగదు బహుమతిని అందించి నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిభ కనబరి చిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్,గడ్డమీది నవీన్ కుమార్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కాళేశ్వరం జోన్ ఇన్చార్జిగా రమేష్

అక్షర దర్బార్,మహాదేవపూర్ : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కాలేశ్వరం జోన్ ఇన్చార్జిగా గాదె రమేష్ ను నియమించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాలేశ్వరం జోన్ పరిధిలో భూపాల పల్లి, కొమురం భీం, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు జిల్లాలు వస్తాయని ఆయన వివరించారు.

పెట్రోల్ బంక్ ఏర్పాటు అభినందనీయం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అక్షర దర్బార్,తొర్రూరు: తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం అభినందనీయ మని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుర్తూరు గ్రామ శివారు ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నూతనంగా ప్రారంభించిన పెట్రోల్ బంక్ ను రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పీఎసి ఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు మాట్లాడుతూ...సొసైటీ ఆధ్వర్యంలో పెద్దవంగర, తొర్రూరు మండలాలు ఉండడంతో ఆరు ఫర్టిలై జర్స్ మరియు రూ.96 లక్షలతో సొంత ఆఫీస్, గోదాం, పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరిగిం దని, అలాగే ప్రతి రైతు పండించిన పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి నిమిషం రైతు కోసమే పనిచేశా మని, జిల్లాలోని 26 ప్యాడి సెంటర్లు ఏర్పాటు చేసి కోటి రూపాయల కమిషన్ పొందుతున్న ఏకైక సొసైటీ మాదేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, డిసిఓ వెంకటే శ్వర్లు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రా రెడ్డి, తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి

అక్షర దర్బార్, భూపాలపల్లి: జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారిగా నేడు బాధ్యతలు స్వీకరించిన జిల్లా పరిషత్ హై స్కూల్ రంగయపల్లి , రేగొండ మండలానికి చెందిన లావుడ్య జైపాల్ నాయక్. జిల్లా కలెక్టర్ ను కలిసి వారికి పుష్ప గుచం మరియు శాల్వ తో కలెక్టర్ గారిని సత్కరిం చారు. ఈ కార్యక్రమములో జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రమేష్ , సాంబమూర్తి , ప్రసాద్ మరియు ఇతర ఫిజికల్ డైరెక్టర్ లు

నిబంధనలు బేఖాతర్!

- షాపింగ్ మాల్స్ లో కార్మికుల శ్రమ దోపిడీ
- పని 12 గంటలు... వేతనం రూ.7 వేలు
- పట్టించుకోని లేబర్ ఆఫీసర్... కార్మిక సంఘాల నిరసన

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని మాల్స్ ల యజమానులు కొందరు ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. మాల్స్ లలో కార్మికులకు తక్కువ వేతనమిస్తూ ఎక్కువ గంటలు పని చేపిస్తుండటం ద్వారా శ్రమ దోపిడికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి. ఇక్కడ పూర్తిగా అనుమతులు లేకుండా షాపింగ్ మాల్స్ ఏర్పాటుచేసిన యజమానులు కొందరు ఎక్కువగా మహిళలను పనుల్లోకి తీసుకొని ఎనిమిది గంటలకు బదులు వారితో 12 గంటల పాటు పని తీసుకుంటున్నారనే ఫిర్యాదులొస్తున్నాయి. కనీసం కూర్చునేందుకు కూడా సమయం ఇవ్వకుండా వారితో వెట్టిచాకిరి చేపిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కుటుంబ పోషణ కోసం మహిళలు, పురుషులు చాలీచాలని వేతనాలతో మాల్స్, కొన్ని వర్తక వ్యాపార సంస్థలలో పనిచేస్తూ ఉండగా వారికి రూ.7 వేల నుండి రూ.పదివేల లోపు జీతాలు మాత్రమే ఇస్తూ 12 గంటల పని చేయించుకుంటున్నట్లు కార్మిక సంఘాల నేతలు పేర్కొంటున్నారు. కార్మికుల అవసరాలను ఆసరాగా చేసుకొని షాపింగ్ మాల్స్ యజమానులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, కార్మికులు ఎవరికి చెప్పుకోకుండా, ఎవరికైనా చెప్తే తమ ఉద్యోగం తీసివేస్తారనే భయం కార్మికుల్లో సృష్టించారని ఆరోపిస్తున్నారు. దీంతో విధి లేని పరిస్థితుల్లో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. మాల్స్ లో కొంతమంది మైనర్లతో కూడా పని చేయించుకుంటున్నట్లు సమాచారం. ఇలాంటి శ్రమ దోపిడీకి గురి అవుతున్న కార్మికుల హక్కులను పర్యవేక్షించాల్సిన సంబంధిత లేబర్ అధికారులు, స్థానిక లేబర్ ఆఫీసర్, ఏఎస్ ఎమ్, డిసిఎల్ కేవలం లేబర్ డిపార్ట్మెంట్ కు సెస్ వసూలు చేయడానికి మాత్రమే ఉంటున్నారని, శ్రామిక వర్గాన్ని పట్టించుకోకుండా వారి సమస్యలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాల్స్, కిరాణా వర్తక, వ్యాపార సముదాయాలను తనిఖీ చేసి కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారం కనీస వేతనం అందేలా, ప్రభుత్వ నిబంధనలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

చర్యలు తీసుకోవాలి..

నక్క చిరంజీవి, బీఆర్టీయూ నేత

పరకాలలో కనీస వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్న మాల్స్ యజమానులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. మహిళ, ఇతర కార్మికులకు కార్మిక చట్టాల ప్రకారం పని గంటలు తగ్గించి కనీస వేతనం చెల్లించాలి. షాపింగ్ మాల్స్ కావలసిన పూర్తి అనుమతులు ఉన్నాయా లేదా అని తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఫిరాయింపు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

కేఏ పాల్ పిటిష న్ ను విచారించిన న్యాయస్థానం

తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా..

అక్షరదర్బార్, హైదరాబాద్: పార్టీ మారిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీచేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు ఇవాళ విచారించింది. ఓ పార్టీ గుర్తుపై గెలిచి, ఇంకో పార్టీలోకి వెళ్లడం రాజ్యాంగ విరుద్ధమని, 10వ షెడ్యూల్ ప్రకారం వీరిపై వేటు వేయాలంటూ పాల్ పిటిషన్‌లో కోరారు. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలందరినీ అనర్హులుగా ప్రకటించాలని ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్ రావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పార్టీ మారిన ఎమ్మెల్యేల జీత భత్యాలు నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని, ఎమ్మెల్యేలను మార్కెట్‌లో కొనుగోలు చేసే వస్తువుల్లాగా చూడకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేఏ పాల్ ధర్మాసనాన్ని కోరారు. వాదనలు విన్న హైకోర్టు అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల కమిషన్‌తో పాటు 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

రూ. 8,36,920 విలువైన పొగాకు ఉత్పత్తుల పట్టివేత..

జనగామలో టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

అక్షరదర్బార్, జనగామ: జనగామ జిల్లాలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు జరిపి నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నారు. నిందితుడిని పోలీసులకు అప్పగించారు. సీపీ ఆదేశాల మేరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిఘా పెట్టారు. ఈక్రమంలోనే జనగామ కుర్మవాడ ఏరియాలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 8,36,920 విలువ గల ప్యాకెట్లను స్థానిక దుకాణాలకు విక్రయించేందుకు కారులో తీసుకువెళ్తుండగా పట్టుకున్నారు. నిందితుడు గమనరాంను అదుపులోకి తీసుకొని జనగామ పోలీసులకు అప్పగించారు. నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్లు కే శ్రీధర్, సబ్ ఇన్స్పెక్టర్ వీ దిలీప్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సీపీ అంబర్ కిశోర్ ఝా అభినందించారు.

చెస్ లో గుర్రపు విద్యాధన్ గౌడ్ ప్రతిభ

- అండర్ 15 వరంగల్ జిల్లా ఛాంపియన్ షిప్ కైవసం
- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

అక్షరదర్బార్, వరంగల్ : వరంగల్ నగరంలోని కన్నా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి అండర్ 15 పోటీల్లో మాస్టర్ జీ పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థి గుర్రపు విద్యాధన్ గౌడ్ ఛాంపియన్ షిప్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీలకు వంద మంది హాజరుకాగా 5 రౌండ్లుగా జరిగిన పోటీల్లో ప్రత్యర్థులపై విద్యాధన్ పైచేయి సాధించాడు. ఈ సందర్భంగా చెస్ అకాడమీ డైరెక్టర్ కన్నా విద్యార్థిని సత్కరించారు. చెస్‌లో ఎంతో గొప్ప భవిష్యత్ ఉందన్నారు. విద్యార్థితో పాటు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినదందించారు.

ముగిసిన జిల్లాస్థాయి పోటీలు

అండర్ 15 చదరంగ పోటీలు వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానంనందు పోటీలు ఘనంగా ముగిశాయి. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు , మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఇందులో ప్రతిభకనబరిచిన నలుగురు బాలురు, నలుగురు బాలికలను ఎంపికచేసి అక్టోబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేశారు. విజేతలుగా నిలిచిన బాలికలు జాన్వి తోట, పి లక్ష్మి శార్వాణి, కె ఆరాధ్య, ఎం హాస్యతోపాటు బాలుర విభాగం నుండి జి. విద్యధన్, ఎం.అభినవ్ రెడ్డి , అల్లాడి శ్రీ వాత్సన్, డీ జితేష్ ను అభినందించారు.

సమస్యలను పరిష్కరించాలి

గ్రీవెన్స్ ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య,

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ



అక్షరదర్బార్, హనుమకొండ : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ కలెక్టర్ పీ ప్రావీణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టరేట్లలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించిన కలెక్టర్లు మాట్లాడుతూ ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రజావాణిలో వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హన్మకొండ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 139 వినతులు రాగా, వరంగల్ గ్రీవెన్స్‌లో 149 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో హన్మకొండ డీఆర్వో వైవీ గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కే నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.50 లక్షల విరాళం

- సీఎం రేవంత్ రెడ్డికి చెక్కు అందజేసిన హీరో మహేష్ బాబు
- సత్కరించిన ముఖ్యమంత్రి రేవంత్

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. అయితే వారిని ఆదుకునేందుకు సినీ హీరో, సూపర్ స్టార్ మహేశ్ బాబు ముందుకు వచ్చారు. ఇప్పటికే ఆయన ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెరో రూ.50 లక్షల చొప్పున ప్రకటించారు. ఈమేరకు సోమవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అందుకు సంబంధించిన రూ.50 లక్షల చెక్కును అందజేశారు. అలాగే ఏఎంబీ మాల్ తరఫున మరో రూ.10లక్షలు అందజేశారు. దీంతో ఆయన తెలంగాణకు మొత్తంగా రూ. 60 లక్షలు ఇచ్చినట్లు అయ్యింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మహేశ్ చెక్కు అందజేశారు. మహేశ్ బాబుతోపాటు ఆయన సతీమణి నమ్రత శిరోద్కర్ కూడా ఉన్నారు. వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన సీఎం ఇద్దరినీ శాలువాతో సన్మానించారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం..

- రాష్ట్రంలో 7,139 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- జాయింట్ కలెక్టర్లు , పౌర సరఫరాల అధికారులతో సమీక్ష

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో పండిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంగాల ద్వారా 4,496, ఐ.కే.పి కేంద్రాల ద్వారా 2102, ఇతరుల ద్వారా 541 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో 2023-24 ఖరీఫ్ పంట కొనుగోలుపై రాష్ట్రంలోని జాయింట్ కలెక్టర్ లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లాస్థాయి పౌర సరఫరాల శాఖ మేనేజర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఖరీఫ్ లో 60 లక్షల 39 వేల ఎకరాల్లో సాగు జరిగిందన్నారు. ప్రభుత్వ అంచనా ప్రకారం 91 లక్షల 38 వేల మెట్రిక్ టన్నుల లక్షల దిగుబడి ఉండొచ్చని తెలిపారు. సన్నాలు, దొడ్డు వడ్లు వేరు వేరు కేంద్రాలలో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అందులో 36 లక్షల 8 వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేస్తే 88 లక్షల 9 వేల వరకు సన్నాల దిగుబడి ఉంటుందని, 23 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగు చేస్తే 58 లక్షల 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవకాశాలు ఉన్నాయని అన్నారు. గతంలో అవకతవకలకు పాల్పడిన మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రజల సొమ్ముతో అప్పు చేసి కొనుగోలు చేస్తున్న ధాన్యం అంశంలో అవకతవకలకు తావునియ్యద్దని ఆయన అధికారులకు సూచించారు. సరిహద్దు రాష్ట్రల నుండి ధాన్యం దిగుమతి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలులో అధికారుల పాత్ర కీలకం అని, ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన

అక్షర దర్బార్,మహాదేవపూర్ : స్వచ్ఛహి సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించారు. అలాగే వర్మి కంపోస్ట్ తయారీ విధానం పై వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎవడ్రా ఆపేది !

ఫోర్త్ పిల్లర్ హల్ చల్

- పచ్చటి అడవుల్లో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా
- మహదేవ్‌పూర్, పలిమెల మండలాల్లో యథేచ్ఛగా దందా..
- ప్రభుత్వ నిబంధనలకు పాతర
- క్వారీల్లో ఎక్స్ ట్రా బకెట్ పేరున రోజుకు లక్షల్లో అక్రమ వసూళ్లు..
- లోడింగ్ ఛార్జీల పేరుతో ఏకంగా ఒక్కో లారీకి రూ.4 వేలు చొప్పున దోపిడీ..
- ఓవర్ లోడ్, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు షరా మామూలే..
- చోద్యం చూస్తున్న టీజీఎండీసీ ..
- రైట్... రైట్ అంటున్న సంబంధిత శాఖలు..
- అధికారులు మౌనం వెనుక అంతర్యమేంటో..?

అక్షరదర్బార్, కాటారం:ఎవడ్రా ఆపేది అంటూ ఇసుక మాఫియా రెచ్చిపోతోంది. పచ్చని అడవుల్లో రాజ్యమేలుతోంది. మహాదేవపూర్, పలిమెల మండలాల్లో ఇసుక మేటలు అందుబాటులో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. గోల్మాల్ లేక యాధృచికమో తెలియదు కానీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తి ఈ రెండు మండలాల్లోని క్వారీల టెండర్లను దక్కించుకున్నాడు. ఓ న్యూస్ చానల్‌లో విలేకరిగా చెలామణి అవుతున్న ఆయన.. తన పలుకుబడి ఉపయోగించి ఇసుక వ్యాపారాన్ని మూడు పువ్వులు.. ఆరు కాయలుగా దినదినాభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. అనుమతుల పేర యథేచ్ఛగా అక్రమ దందాకు తెరలేపాడు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక తోడేస్తున్నా.. ఎక్స్ ట్రా బకెట్ పేరుతో ఒక్కో లారీకి రూ.2 వేలు దండుకుంటున్నా.. లోడింగ్ చార్జ్ రూ. లక్షల్లో వసూలు చేస్తున్నా.. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వదిలేస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. అనుమతుల పేరిట ఇసుక దోపిడీ కొనసాగుతుండగా అధికారులు మౌనం దాల్చడం వెనక అంతర్యమేమిటో బోధపడడంలేదు. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహదేవపూర్, పలిమెల మండలాల్లోని ఇసుక తవ్వకాలు, రవాణాపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

రోజుకు లక్షల్లో అక్రమ వసూళ్లు..

టెండర్ల ప్రక్రియతో క్వారీలను తన ఆధీనంలోకి తెచ్చుకున్న సదరు వ్యక్తి తనకున్న రాజకీయ అండదండలతో ఎక్స్ ట్రా బకెట్ పేరుతో ఇసుకాసురుడి అవతారమెత్తాడు. నిబంధనల ప్రకారం ఒక్కో లారీకి పరిమిత క్వాంటిటీతో ఇసుకను లోడ్ చేయాల్సి ఉండగా అవేవీ పట్టించుకోకుండా ఎక్స్ ట్రా బకెట్ పేరుతో ఒక్కో లారీకి రూ.2 వేలు దండుకుంటూ తనకెవరూ అడ్డంటూ ఛాలెంజ్ విసురుతున్నాడు. ఇలా రోజుకు ఒక్కో లారీకి రూ.2వేలు వసూలు చేస్తుండగా ఉమ్మడి మహాదేవపూర్ లోని తనకున్న క్వారీల్లో నుంచి సుమారు 200 లారీల చొప్పున లెక్కలేసుకున్నా రోజుకి కేవలం అదనపు బకెట్

మీదనే సదరు కాంట్రాక్టర్ లక్షల్లో దండుకుంటున్నాడు. అంతేకాకుండా లోడింగ్ ఛార్జీల పేరుతో ఏకంగా ఒక్కో లారీకి రూ.4 వేలు చొప్పున బాహాటంగానే వసూలు చేస్తుండడం పరిపాటిగా మారింది. దీంతో లోడింగ్ చార్జ్ పేరున రూ. 8 లక్షల చొప్పున వసూలు చేస్తున్నాడంటూ ఆరోపణలు వస్తున్నాయి. అసలీ లోడింగ్ ఛార్జీలేంటని ఎవరైనా లారీ డ్రైవర్ ప్రశ్నిస్తే చాలు దాదులకు దిగుతారనేది ఓపెన్ టాక్.

చోద్యం చూస్తున్న టీజీఎండీసీ ..

ప్రభుత్వ ఇసుక పాలసీ విధానం సజావుగా కొనసాగేలా టీజీఎండీసీ అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాల్సి ఉంటుంది. అయితే సక్రమంగా ఉంటే జీతం చాలదనుకుంటున్నారో ఏమో క్వారీల పట్ల అక్రమంగా వ్యవహరిస్తున్న తీరు ఉమ్మడి మహాదేవపూర్లో టీజీఎండీసీపై సర్వత్రా విమర్శలు ఎదురవుతున్నాయి. సదరు ఇసుక కాంట్రాక్టర్లతో కుమ్మక్కవుతున్న పీవో, సంబంధిత సూపర్వైజర్లు ఇసుక మాఫియాకు అడ్డుచెప్పాల్సింది పోయి చెరో సగమంటూ వారితోనే చేతులు కలుపుతున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదనపు బకెట్ దందా విషయంలో క్వారీ సూపర్వైజర్తో పాటు టీజీఎండీసీ సూపర్వైజర్లు ఇద్దరు కలిసి లోడింగ్ చేపిస్తుండగా అందులో వచ్చిన డబ్బులను అక్కడే పంచుకుంటారని సమాచారం. ఇలా టీజీఎండీసీ అండదండలతోనే ఇసుక కాంట్రాక్టర్లు రెచ్చిపోతున్న తీరు విమర్శలకు తావిస్తోంది.

రైట్.. రైట్ అంటున్న అధికారులు

ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టవేయాల్సిన సంబంధిత శాఖల అధికారులు క్వారీ ఓనర్లతో కుదుర్చుకున్న పరస్పర అంగీకారంతో రైట్.. రైట్ అంటూ ఇసుక లారీలను సాగనంపుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. లా అండ్ ఆర్డర్ తోపాటు విజిలెన్స్, ఆర్టీఏ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ అలెర్ట్గా ఉండాల్సి ఉండగా ఇక్కడంతా తమకు మామూళ్లేనని పరోక్ష సమాధానమిస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా క్వారీల్లో అదనపు బకెట్ల దందాతోపాటు జీరో దందా, ఓవర్ లోడ్, నంబర్ ప్లేట్లు లేని లారీల్లో ఇసుక తరలించకపోవడం, మద్యం సేవించి అతివేగంతో లారీలు నడపడం వంటివి షరా మామూలుగానే కొనసాగుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతుండగా ఆయా శాఖల అధికారులు మౌనంగా ఉండడంపై విమర్శలు వస్తున్నాయి. క్వారీ ఓనర్ల పట్ల జీ హుజూర్ అంటూ తమ వినయాన్ని చాటుతుండడంపై ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతోంది.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

అక్షరదర్బార్, హన్మకొండ : తెలంగాణ రాష్ట్రం లో ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వీసీ పోస్టుల భర్తీలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని, పెం డింగులో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్షిప్ బకాయి లు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శివనగర్‌ని తమ్మెర భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. మే 21న వీసీల పదవీకాలం పూర్తయితే 15 రోజుల్లో సెర్చ్ కమిటీ సమావేశాల ద్వారా వీసీల నియామకం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలలు కావస్తున్నా ఇంకా నియామకం చేపట్టలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ పై సమీక్ష చేసి అన్ని విభాగాల్లో అన్ని విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఇంటి స్థలాలు ఇప్పించండి..

- ఎమ్మెల్యే నాయినిని కోరిన ఏకశిలా హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ నిర్వాహకులు
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే..
- 15 రోజుల్లో ప్రక్రియ పూర్తిచేస్తానని హామీ..

ఎమ్మెల్యేతో సమావేశమైన సొసైటీ నిర్వాహకులు

అక్షరదర్బార్, హన్మకొండ: ఏకశిలా హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ నిర్వాహకులు హనుమకొండ బాలసముద్రంలోని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు నాయిని రాజేందర్ రెడ్డికి ఏర్పాటు నాటి నుండి నేటి వరకు సొసైటీకి సంబంధించిన వివరాలను వివరించారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మునిపల్లిలో 10.33 గుంటల ఎకరాల స్థలాన్ని 200 మంది సభ్యులకు కేటాయించారని జీవో కాపీలు, ఉత్తర ప్రత్యుత్తరాలను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి విన్నవించారు. ఇళ్లస్థలాల ప్రక్రియను మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయారిటీగా చేపట్టి అందజేసే కార్యక్రమాల కు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో వరంగల్ జిల్లాలోని రెండు సొసైటీలకు స్థలాలు అప్పగించే విషయంలో హెడ్ ఆన్ అకౌంట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి 15 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పిన్నా శివకుమార్, కార్యదర్శి లెనిన్, అడ్వైజర్ కక్కెర్ల అనిల్ కుమార్ గౌడ్ తోపాటు సీనియర్ పాత్రికేయులు సభ్యులు తోట సుధాకర్, శ్రీధర్ రెడ్డి, నాయకత్ సుభాష్, గడ్డం కేశమూర్తి, కంచ కుమారస్వామి, రాజేశ్వరరావు, సుభాష్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.